W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



3-4-2026 వరంగల్



## వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

వరంగల్ మహానగరంలో విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శోభాయాత్రలో భాగంగా హనుమాన్ స్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి భక్తి శ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు.



02

## ప్రజలవద్దనే పరిపాలన సాగిస్తున్న ప్రజా ప్రభుత్వం

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డ్ సభలు జరుగుతున్న నేపథ్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి 29వ డివిజన్ వార్డ్ సభలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి హాజరయ్యారు. కార్యక్రమం రాష్ట్ర గీతంతో ప్రారంభమైంది.



03

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామసభల నిర్వహణ చేపట్టడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం పెద్దకొడేపాక గ్రామ సభలో ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు గ్రామసభలు కీలక వేదికలుగా మారుతున్నాయని పెద్దకోడపాక గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు.

## సమస్యల పరిష్కారానికే

# గ్రామ సభలు

## ప్రజాసేవలో ఏమి ఆశించని వారే నిజమైన ప్రజా ప్రతినిధులు



రాష్ట్ర దేవాదాయ అటవీ **పర్యావరణ శాఖ** మంత్రి కొండా సురేఖ

శానిటేషన్ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అవసరం

### శానిటేషన్ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం అవసరం

ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే గుర్తించి వాటిని పరిష్కరించేందుకు గ్రామ సభలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ప్రజాపాల ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేటలో నిర్వహించిన గ్రామ సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ కావేటి కవిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి కొండా సురేఖ ప్రసంగం అందరిని ఆకట్టుకుంది.

04

మహా వరంగల్, బ్యూరో

# ప్రజలవద్దనే పరిపాలన సాగిస్తున్న ప్రజా ప్రభుత్వం








**మహా వరంగల్ బ్యూరో:** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డ్ సభలు జరుగుతున్న నేపథ్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి 29వ డివిజన్ వార్డ్ సభలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి హాజరయ్యారు. కార్యక్రమం రాష్ట్ర గీతంతో ప్రారంభమైంది. అనంతరం వార్డ్ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే ప్రత్యక్షంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. బల్దియా పరిధిలో 99 రోజుల ప్రణాళిక ద్వారా చోటు చేసుకుంటున్న అభివృద్ధి, మార్పులను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన సమయంలో రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, గత పాలకుల అప్పులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేస్తోందని చెప్పారు. పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్ కాలం నుంచి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి పథకం క్షేత్ర స్థాయిలో అమలు అయ్యేలా పర్యవేక్షణ జరుగుతోందని వివరించారు. మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా దేశంలోనే ప్రత్యేకంగా సన్నబియ్యం పంపిణీ చేపట్టి, పాఠశాలల నుంచి కళాశాలల వరకు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. నగర మేయర్ మాట్లాడుతూ నగర అభివృద్ధికి ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. 99 రోజుల ప్రణాళిక ద్వారా మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి అంశాల్లో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయని చెప్పారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా మున్సిపల్ యంత్రాంగం పనిచేస్తోందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక లక్ష్యం ప్రజలకు సేవలను వారి వద్దకే తీసుకువెళ్లడమేనని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పని చేస్తూ, ప్రజల నుండి వచ్చిన వినతులను సమయానికి పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. వార్డ్ సభలు ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసే వేదికగా ఉపయోగించుకోవాలని సూచించారు. 99 రోజుల ప్రణాళిక ద్వారా నగరంలో మౌలిక వసతులు, సేవల పరంగా గణనీయమైన మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం స్థానికంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ప్రత్యేక అధికారి నర్సింహా మూర్తి, సీఎం హెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
3-4-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# మ్యాపింగ్ ప్రక్రియను పటిష్టంగా చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్


**హనుమకొండ మహా:** మే నెలలో ప్రారంభం కానున్న జనగణన కార్యక్రమానికి సంబంధించి హౌస్ లిస్టింగ్ బ్లాక్ వారీగా మ్యాపింగ్ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సూచించారు. గురువారం హనుమకొండ నక్కలగుట్టలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట సర్కిల్ పరిధిలో జనగణనలో భాగంగా చేపడుతున్న హౌస్ లిస్టింగ్ బ్లాక్ మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్‌గా కూడా వ్యవహరిస్తున్న కలెక్టర్, మ్యాపింగ్ పనుల పురోగతిని సమీక్షించారు. మ్యాపింగ్ ప్రక్రియ ఎలా నిర్వహిస్తున్నారు, ఏ విధానాలను అనుసరిస్తున్నారు అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా లోపాలు లేకుండా ఖచ్చితత్వంతో మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, జనగణన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు మ్యాపింగ్ దశ అత్యంత కీలకమని పేర్కొన్నారు. హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లను స్పష్టంగా గుర్తిస్తూ, ఎటువంటి సందిగ్ధతలకు తావులేకుండా పటిష్టంగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, అధికారి సంతోష్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామసభలు

## భూపాలపల్లి ఎమ్మెల్యే జిఎస్ఆర్



**మహా వరంగల్ బ్యూరో:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామసభల నిర్వహణ చేపట్టడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం పెద్దకొడేపాక గ్రామ సభలో ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకు గ్రామసభలు కీలక వేదికలుగా మారుతున్నాయని పెద్దకోడపాక గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక గ్రామసభలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం పరిధి శాయంపేట మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామసభలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్. రవి, ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరి చేసినట్లు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతున్నట్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తో పాటు ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నట్లు, రైతులకు రుణమాఫీతో పాటు రైతు భరోసా కూడా ఇచ్చామని, రైతులు పండించిన సన్నబడ్లకు మద్దతు ధరతో పాటు బోనస్ కూడా కల్పించామని వివరించారు. భూపాలపల్లి నియోజకవర్గానికి ఇప్పటికే 3500 ఇండ్లు మంజూరి అయ్యాయని, ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ కూడా తీసుకొచ్చామని, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏ.టి.సి) ను తీసుకొచ్చామని దీని ద్వారా నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం విద్యా,వైద్యానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్.డి.ఓ డాక్టర్ కన్నం నారాయణ , శాయంపేట తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ , ఎంపీడీఓ ఫణిచంద్ర , విద్యుత్ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

- ప్రజాసేవలో ఏమి ఆశించని వారే నిజమైన ప్రజా ప్రతినిధులు
- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- శానిటేషన్ నిర్వహణ  లో ప్రజల భాగస్వామ్యం అవసరం
- గ్రామసభ లో పాల్గొన్న మంత్రి, మేయర్, కలెక్టర్
- పథకాలకు శ్రీకారం చుట్టిన సీఎంకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి



**మహా వరంగల్ బ్యూరో:** ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే గుర్తించి వాటిని పరిష్కరించేందుకు గ్రామ సభలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేటలో నిర్వహించిన గ్రామ సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ కావేటి కవిత అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి కొండా సురేఖ ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. ఈ మంత్రి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి తగిన ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించడం ద్వారా సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని మంత్రి గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 'ఇందిరమ్మ రాజ్యం' వస్తుందని నమ్మి ప్రజలు తమను గెలిపించారని, ఆ విశ్వాసానికి అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నిరుపేదలు, మహిళలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం, ముఖ్యంగా ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచడం వంటి పథకాలు ప్రజలకు అందుతున్నాయని, ఈ పథకాల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవలను వరంగల్ జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలను కూడా తరచుగా తనిఖీ చేస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించే అవకాశముందని, దీంతో మహిళలకు మరిన్ని రాజకీయ అవకాశాలు లభిస్తాయని అన్నారు. పట్టణాల్లో శానిటేషన్ నిర్వహణ లో ప్రజల భాగస్వామ్యం అవసరమని

పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తడి-- పొడి చెత్తను వేరు చేయాలని, శానిటేషన్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని మంత్రి సూచించారు. జీడబ్ల్యూఎంసీ స్వచ్ఛత యాప్ పై ప్రజల్లో అవగాహన పెంచి వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. వీధి వ్యాపారులు పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తీసుకున్న పలు కీలక నిర్ణయాలు, నూతన పథకాలను మంత్రి క్షుణ్ణంగా వివరించారు. సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అంగన్వాడీ నుండి కళాశాల స్థాయి వరకు విస్తరించడం, ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.15 కోట్ల మందికి రక్షణ కల్పించడం, కుటుంబ పెద్ద మరణిస్తే రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించడం వంటి నిర్ణయాలు ప్రజలకు భరోసా నిస్తాయని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ వరకు విస్తరించడం ద్వారా విద్యార్థుల పోషకాహారం, హాజరు శాతం పెరుగుతాయని అన్నారు. దివ్యాంగ విద్యార్థులకు మోటారు సైకిళ్లు, ట్రైసైకిళ్లు అందజేయడం, పంట మార్పిడి విధానాలను ప్రోత్సహించడం, పట్టణాల్లో మిద్దె తోటలను అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలను కూడా ప్రభుత్వం చేపడుతోందన్నారు. స్థానిక నాయకులు నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తేనే నిజమైన నాయకులుగా ఎదుగుతారని ప్రజాసేవలో ఏమి ఆశించని వారే నిజమైన ప్రజా ప్రతినిధులు అని మంత్రి అన్నారు. నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుండటం ఆనందదాయకమని తెలిపారు. ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు మహిళలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణలో అవకాశాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో



భాగంగా ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. మార్చి 6 నుండి 15 వరకు శానిటేషన్ డ్రైవ్‌లు నిర్వహించామని, వాటర్ ట్యాంక్‌ల శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టామని, ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించడమే లక్ష్యంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఏప్రిల్ 6 నుండి జూన్ 12 వరకు చేపట్టబోయే కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి,



సమ్మయ్య (అడ్మిన్), ఎంహెచ్ఓ డా. రాజేష్, తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగాన్ని బాధ్యతగా నిర్వర్తించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ మహా:** గ్రూప్-1 కేడర్ కు ఎంపికై వివిధ జిల్లాల్లో అధికారులుగా నియమితులైన వారు ప్రభుత్వ ఉద్యోగాన్ని ఎంతో బాధ్యతగా నిర్వర్తించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 64మంది గ్రూప్-1 అధికారులతో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సమావేశమయ్యారు. రాష్ట్రంలో గ్రూప్ వన్ ఎగ్జామ్స్ లో సెలెక్ట్ అయ్యి క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చిన 64 మంది గ్రూప్-1 కేడర్ ఆఫీసర్లు ఆత్మకూరు, దామెర మండలాల్లో స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘాల, మండల సమైక్య సమావేశాలను పరిశీలించారు. క్షేత్ర పర్యటన అనంతరం హనుమకొండ కలెక్టరేట్ కు రాగా జిల్లా కలెక్టర్ వారితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గ్రూప్ వన్ ఉద్యోగాలను యంగ్ ఏజ్ లోనే సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. తక్కువ ఏజ్ లోనే ఉద్యోగం సాధించిన వారికి ఎంతో సర్వీస్ ఉంటుందన్నారు. ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఎంతో కష్టపడి చదివి గ్రూప్ వన్ కేడర్ ఉద్యోగాన్ని సాధించారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని బాధ్యతగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలని తెలియజేయడం జరిగింది. ఉద్యోగాన్ని బాధ్యతగా తీసుకొని ఆ ఉద్యోగానికి న్యాయం చేయాలన్నారు. ఉద్యోగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. డి ఆర్ డి ఓ మేన శ్రీను, సెర్ఫ్ డైరెక్టర్ నవీన్, అడిషనల్ డి ఆర్ డి ఓ వెంకటేశ్వర్లు, ఎం సి హెచ్ ఆర్ డి ఫీల్డ్ విజిట్ ఆఫీసర్ శ్రీనివాస్, డిపిఎంలు దయాకర్, అనిత, ఏపిఎం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

## నివాళులు అర్పించిన వరంగల్ జిల్లా కలెక్టర్

**మహా వరంగల్ బ్యూరో:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక సమానత్వానికి, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిబిసిడిఓ పుష్పలత, గౌడ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్

## కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న

**హన్మకొండ మహా:** హనుమకొండ జిల్లా కాజీపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కాజీపేట పట్టణ పరిధిలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 5 మంది పై మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసి ఆ వాహనాలు సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న మాట్లాడుతూ వేసవి సెలవుల దృష్ట్యా తల్లితండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ మీ మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన యెడల వారి పై మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ చేసి కోర్ట్ లో హాజరు పరచటం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా వాహనం ఇచ్చిన తల్లితండ్రుల పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.




# నిషేధిత గుట్కా విక్రయిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు

**మహా వరంగల్ బ్యూరో:** నియమ నిబంధనలను ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులను, ప్రభుత్వ నిషేధిత గుట్కా విక్రయిస్తున్న వ్యక్తుల పై గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. నేరస్తుల వివరాలు:గోనె శ్యామ్ సుందర్, తండ్రి పేరు మల్లా రెడ్డి వయస్సు 28 సంవత్సరాలు, కులం: లక్కమారికాపు , వృత్తి వ్యాపారం, నివాసం గంగాదేవి పల్లి గ్రామం, గీసుగొండ మండలం మాసాని ప్రకాష్, తండ్రి పేరు సామీల్ , వయస్సు 35 సంవత్సరాలు, కులం: మాదిగ, ప్రకాష్ కిరాణం షాప్ శాయంపేట హవెలి గ్రామం గీసుగొండ మండలం అని పోలీసులు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే.. గీసుగొండ మండలానికి చెందిన పైన తెలిపిన వ్యక్తులు పొగాకు ఉత్పత్తులు,ప్రభుత్వ నిషేధిత గుట్కాలను నియమ-నిబంధనలను ఉల్లంఘించి విద్యా సంస్థలకు దగ్గరలో విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పై వ్యక్తుల కిరాణం, పాన్ షాపుల వద్దకు వెళ్లి పంచుల సమక్షంలో వారి వద్ద పొగాకు ఉత్పత్తులు, ప్రభుత్వ నిషేధిత గుట్కాను సీజ్ చేసి వారి పై కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ డి విశ్వేశ్వర్ తెలిపారు.

# వరంగల్‌లో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

## పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ మహానగరంలో విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శోభాయాత్రలో భాగంగా హనుమాన్ స్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి భక్తి శ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో, భక్తి భావంతో కొనసాగింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. యువతలో దేశభక్తి, ధార్మిక విలువలు పెంపొందించడానికి హనుమాన్ శోభాయాత్రలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తల్లి, కుమార్తెల అనుమానాస్పద మృతిపై దర్యాప్తు

## కేసు పురోగతి ఘటన స్థలాన్ని పరిశీలించిన వరంగల్ సిపి

**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పున్నేలులో తల్లి, ఇద్దరు కుమార్తెలు స్విమ్మింగ్ పూల్‌లో అనుమానాస్పదంగా మృతి చెందారు. వీరి మృతి మిస్టరీగా మారింది. ఈ ఘటన ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ముఖ్యంగా ఈ ఘటనను సీపీ సన్‌ప్రీత్ సింగ్ తీవ్రంగా పరిగణించారు. ఘటనా స్థలాన్ని సీపి స్వయంగా పరిశీలించారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఇతర అధికారులతో కలిసి కేసు దర్యాప్తు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మరణాలకు గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించి, త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని అధికారులను సిపి ఆదేశించారు.





# 19 డొమెస్టిక్ సిలిండర్లు సీజ్ చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరంలోని కృష్ణ కాలనీలో టాస్క్ ఫోర్స్ తనిఖీలు నిర్వహించి 19 గ్యాస్ సిలిండర్లు సీజ్ చేశారు. ఈ సందర్భంగా గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నారన్న సమాచారంతో లహరి ఫుడ్ క్యాటరింగ్ యజమాని సంతోష్ కుమార్ నివాసంలో తనిఖీలు చేపట్టారు. ఈ దాడిలో రూ. 47,500 విలువైన 19 డొమెస్టిక్ సిలిండర్లను సీజ్ చేశారు. ఈ దాడి టాస్క్ ఫోర్స్ సిఐ లు జి బాబూలాల్, కే సుధాకర్ నేతృత్వంలో ఆపరేషన్ జరిగింది.

# రూ. 4 70 లక్షల విలువైన గుట్కా పట్టివేత

## ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్

**హన్మకొండ మహా:** హనుమకొండ నగరం టైలర్ స్ట్రీట్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర ఉన్న శివం కిరాణా స్టోర్ లో అక్రమంగా నిల్వ ఉంచిన నిషేధిత పొగాకు ఉత్పత్తులను పట్టుకున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. నిందితుడు రాజ్ పుత్ చేతన్ అట్టి నిషేధిత పొగాకు ఉత్పత్తులను ఇతర ప్రాంతాల నుండి తెప్పించి నగరంలోని పలు షాపుల వారికి అమ్ముతున్నట్టు విచారణలో వెల్లడైంది. అతని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు హన్మకొండ ఎస్సై కిషోర్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది మహిపాల్, తిరువర్ధన్ అట్టి కిరాణా షాప్ పై రైడ్ చెసి గుట్కాలు స్వాధీన పరుచుకున్నట్టు ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి





**మహా వరంగల్ బ్యూరో:** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం చౌల్లపల్లి గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభోత్సవం చేసారు, ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో ఘనంగా సన్మానించి,కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు.

# అర్హులైన పేద ప్రజలకు న్యాయం చేయండి

## 22 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి.. మంత్రికి, జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ పరిధిలో ఉన్న పేద వర్గాలను గుర్తించకుండా కిరాయి ఇండ్లలో ఉంటున్న వారిని సొంత ఇంటిలో ఉంటున్నట్లుగా, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులుగా అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కూలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా, శిథిలావస్థలో ఉన్న గూన పెంక ఇండ్లను పక్కాభవనాలుగా తప్పుడు సర్వే చేసి వ్రాసుకున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసిన సిబ్బంది అనాలోచిత విధానాలు ఉన్నతాధికారుల తప్పుడు సర్వే కారణంగా డివిజన్లో అర్హులైన అనేకమంది పేదవర్గాలు నష్టపోయారని స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరి వివరాలు సేకరించి మరల వారు చేస్తున్నటువంటి కూలి పనులు, కూలుటకు సిద్ధంగా ఉన్న ఇండ్లు, కిరాయి ఉంటున్న వారి వివరాలు సేకరించి మళ్లీ సర్వే చేయించి ఇండ్లు మంజూరి చేయించినప్పటికీ అధికారులు ఇంకా ఇండ్ల పనులు ప్రారంభించడం లేదు . ఈ సందర్భంగా బుధవారం ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి వచ్చిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద కు 22వ డివిజన్



కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి వినతిపత్రం సమర్పించారు. అత్యంత వెనుకబాటులో ఉన్న 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ దళితవాడకు సంబంధించి పేద వర్గాలు ఉన్నటువంటి ప్రాంతంలో తప్పుడు సర్వే చేయడం వల్ల అనేక మంది నష్టపోతున్న కారణంగా నిజమైన సర్వే చేయించి అధికారులకు వివరాలు సమర్పించినప్పటికీ నిజమైన లబ్ధిదారులకు ఇంకా ఇండ్ల మంజూరి ఇచ్చిన పనులు ప్రారంభించకపోవడం పట్ల స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారని ఈ విషయమై అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినా పట్టించుకోవడం లేదని మంత్రికి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ రాష్ట్రమంత్రికి వివరాలతో కూడిన విజ్ఞప్తి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పందిస్తూ నిజమైన లబ్ధిదారులకు నష్టం జరిగితే వెంటనే పరిశీలించి వారి ఇండ్లు ప్రారంభిస్తామని ఇండ్లు లేని పేదవారందరికీ సొంత ఇంటి కలను నిజం చేయడమే ప్రజా పాలన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. లబ్ధిదారులందరికీ వెంటనే ఇండ్లు మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు అర్హత ఉండి లబ్ధి పొందని బాధితులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ గోవిందరాజ స్వామి పెద్ద రథోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్సీ , కార్పోరేటర్ సీనియర్ నేతలు



**మహా వరంగల్ బ్యూరో:** శ్రీ గోవిందరాజస్వామి వారి పెద్ద రథోత్సవం గుట్ట కింది రథశాల వద్ద నుండి అర్చక స్వాముల పూజా కంకణ్యాలతో పూర్తి చేసుకుని దుష్టికుంభం పోసి స్థానాచార్యులు వేణుమాధవ్ స్వామి ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి ముఖ్య అర్చకులు వేణు స్వామి అరుణ్ గోవిందు హేమంతు కిరణ్ మంత్రోచ్ఛారణలతో స్వామివారిని రథం పై ప్రతిష్టించి అలంకరించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి డిప్యూటీ స్పీకర్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, ముఖ్య అతిథులుగా ఆలయ కార్యనిర్వాహ అధికారి అద్దంకి నాగేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ముదిరాజ్ రథసారథి చింతాకుల సునీల్ హాజరయ్యారు. డప్పు చప్పుళ్ళతో పెద్ద రథోత్సవం వైభవంగా ప్రారంభించారు, అనంతరం కార్పొరేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ తరతరాల నుండి శ్రీ గోవిందరాజస్వామి సేవలో ముదిరాజులు



రథసారదులుగా రథోత్సవాన్ని ముందుండి నడిపించే అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని అందరు కలిసికట్టు తమ తమ పనులను సైతం పక్కనపెట్టి ఈ ఐదు రోజులు స్వామివారితో ఊరేగింపులో పాల్గొనడం అదృష్టంగా భావిస్తారు, గురువారం సాయంత్రానికి దుర్గేశ్వర స్వామి ఆలయం ముందు వరకు వెళ్లి నిద్ర చేస్తుంది. ఈ కార్యక్రమంలో ముదిరాజు రథసారథులు, ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బయ్య స్వామి , పులి రజనీకాంత్, అశోక్, విజయ్, కుమారస్వామి, రమేష్, రాజేందర్, శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బాష్పాక సదానందం, ప్రకాష్, జారతి రమేష్, ఆలయ ధర్మకర్తలు గూడ శారద ,సత్య నారాయణ, నాగరాజు, గోవిందాద్రి సేవాదళ్ సభ్యులు మహిళలు యువకులు పాల్గొన్నారు.